# భస్మజాబాలోపనిషత్తు

– డా. కరి పురుషోత్తమాచార్యులు

**ఉపోద్ఘాతమ్ :**

భస్మజాబాలోపనిషత్తు అధర్వణవేదానికి అంతర్భాగంగా ఉండేది. ఈ భస్మజాబాలోపనిషత్తులో త్రిమూర్తులైన బ్రహ్మవిష్ణురుద్రులు ముగ్గురికీ అతీతమైన, అద్వైతతత్వమైన శివుడిని నాలుగవ వస్తువుగా నిర్దేశిస్తున్నారు. ఆ నాలుగోతీతమైన శివవిద్యకు అంగంగా వేదసారమైనటువంటి భస్మం యొక్క తిర్యక్పుండ్రధారణవిధి ఉపదేశించబడుతోంది. ''**శ్రీఫలదళైః తేన అక్షధారణం**'' అనే వాక్యం మొదలుకొని భస్మధారన విధి విస్తారంగా ఈ ఉపనిషత్తులో వివరింపబడతున్నది. భస్మధారణం మరియు రుద్రాక్షధారణం బ్రాహ్మణాదులకు వారు ప్రతినిత్యమూ ఆచరించే ఆధ్యాత్మిక కార్యములలో అవశ్యం చేయదగిన పనిగా విధించబడినాయి. భస్మధారణం, అలాగే రుద్రాక్షధారణం చేయకుండా కర్మలను ఆచరించిన యెడల ప్రత్యవాయం (పాపం) కూడా చెప్పబడుతున్నదీ ఉపనిషత్తులో.

అధికార సంపదకొరకై, మరియు బ్రహ్మోపాసన సిద్ధించుట కొరకునూ, రుద్రాక్ష మాలనూ, మరియు భస్మమునూ ధరించి ఓంకారసహిత పంచాక్షర శివమంత్రోపదేశం చేయబడింది ఇందులో. తదుపరి శివతత్వం కూడా విరివిగా వివరించబడుతున్నది. శివుడు పరమాత్మునిగా ఇతరులవలే గుణములు కలవాడిగా కాక, ఎటువంటి గుణములూ లేనివాడిగా, ఎటువంటి ఆకారమూ లేనివాడిగా వర్ణించబడుతూనే, అతని ఉపాసనకొరకై ఉపాసకులకు ఏదో ఒకరూపములో అతని ఉనికి కావాలి కనుక, అందుకోసం లింగాన్ని రూపంగా కల్పించి, బ్రహ్మాది సమస్త దేవమనుష్యతిర్యక్స్థావరముల చేత పూజింపబడుటకొరకై శివలింగార్చన కూడా ఉపదేశించబడుతున్నది.

శివలింగారాధన చేసిన భక్తుల జీవితంలో కోరిన కోరికలు తీరడమే కాక, ఐహికా ముష్మిక ఫలములు రెండునూ దక్కి, శివప్రసాదం (అనుగ్రహం) వలన అన్నింటికంటే గొప్పదైన బ్రహ్మవిద్యాప్రాప్తి కూడా జరుగుతుందని చెప్పబడింది. ఇది సామాన్యులైన భక్తులు శివలింగార్చన చేయుట వలన పొందే లాభములు.వీరుకాక, విశేషంగా దీక్షలు తీసుకున్న పాశుపతులు రౌద్రులు, శైవులు, ఆగమికులు, అనబడేవారు రుద్రాక్ష మాలాధరులై భస్మధారణులై మాత్రమే శివపూజను చేయుటవలన శివలోకమును చేరుకోగలరు. అట్లే కాశీక్షేత్రము లింగరూపంగా వర్ణించబడినది. అటువంటి కాశీక్షేత్రవాసం చేసినవారు తప్పక శివలోకమును చేరగలరని చెప్పబడుతున్నది.

**భస్మజాబాలోపనిషత్ – ఉపదేశికులు**

అధర్వణవేదాన్తర్గతమైన ఈ భస్మజాబాలోపనిషత్తును జాబాలిమహర్షివంశానికి చెందిన భుసుండుడనే పరమతపస్వి పరమశివునికోరగా, పరమశివుడు ఎంతో కరుణతో ఉపదేశిస్తున్నాడు. భస్మాన్ని ఎందుకు ధారణ చేయాలి? భస్మాన్ని ఎలా తయారుచేస్తారు? భస్మాన్ని తయారుచేయడానికి ఏ ద్రవ్యాలు ఉపయోగపడతాయి అనే విషయాలను తపస్వి భుసుండుడు శివుడిని కోరతాడు. భస్మజాబాలోపనిషత్తు రెండు అధ్యాయాలుగా ఉంటుంది. మొదటి అధ్యాయంలో భస్మనిర్మాణానికి సంబంధించిన అనేక విషయాలు వివరించబడుతూ ఉండగా, రెండవ అధ్యాయంలో భుసుండుడు బ్రాహ్మణుడి నిత్యవిధులను గురించి, అతడు ఎవరిని కొలవాలి? ఎలా కొలవాలి? బ్రాహ్మణుడు ఏ విధులను అనుష్ఠించకపోతే ఏ దోషము? అందుకు ప్రాయశ్చిత్తము లేమిటి? మొదలైన పలువిషయాలు ప్రస్తావించబడుతున్నాయి. భస్మాన్ని సిద్ధం చేయడానికి అవసరమైన ద్రవ్యములను సంస్కరించేక్రమంలో జరిగే ప్రతీ చర్యా మంత్రపూతంగా జరుగుతుంది. నిప్పులో కాలిన ప్రతీవస్తువూ బూడిదే అయినా శరీరంపై ధరించడానికి యోగ్యమైనది మాత్రమే పవిత్రభస్మం అవుతుంది. మంత్రాలను

చదువుతూ ఏదో ఒక భస్మాన్ని ధరించడానికి వీలులేదు. అలాగే ఏదో ఒకమంత్రాన్ని జపిస్తూ భస్మాన్ని తయారుచెయ్యడానికి వీలులేదు. అందుకోసమంటూ కొన్ని నిర్దిష్టమైన మంత్రాలు ఉంటాయి. కేవలం మంత్రోచ్చారణ చేత భస్మం తయారుకారాదు. విధిగా అగ్నిప్రతిష్ఠాపన చేసి అందులో హోమం చేయగా మిగిలినద్రవ్యం మాత్రమే భస్మం అనబడుతుంది. భస్మధారణకు కూడా నిర్దిష్టమైన వేదమంత్రములు ఉంటాయి.

**భస్మనిర్మాణ విధి**

భస్మాన్ని తయారు చేసేక్రమంలో మొదటగా గోమయం (ఆవుపేడ) సంగ్రహించబడుతుంది. ఆ గోమయాన్ని ఒక పాలాశపత్రంలో (మోదుగాకు) ప్రాతః కాలంలో సూర్యునికి ఎదురుగా ఎండలో ఎండబెట్టాలి. అలా పలాశపత్రంలో పెట్టేసమయంలో త్ర్యయంబకం యజామహే అనే మంత్రాన్ని జపించాలి. తరువాత ఏదో ఒక విధానంలో అగ్నిని పుట్టించాలి. అందుకోసం కొన్ని పద్ధతులు చెప్పబడ్డాయి శాస్త్రంలో, సూర్యకాంతమణి ద్వారాకానీ, భూతద్దం  నుండి ప్రసరించబడిన సూర్య కిరణాల ద్వారా దూది, తవుడు, పిడకలు, వట్టివేరులూ మొదలైన శాస్త్రీయ ద్రవ్యములను మండించడం ద్వారా (అగ్నిని పుట్టించుట) మరియు అరణిమంథనం ద్వారా కానీ, అనగా జమ్మి, రావి చెక్కలనుపైన క్రింద ఉంచి, మధ్యలో పొడుగాటి మరోచెక్కతో ప్రాచీనకాలంలో వెన్న చిలికినట్టు మథించడం ద్వారా నిప్పును పుట్టించడం, మరియు లౌకికాగ్నిని వెలిగించి కానీ అగ్నిప్రతిష్ఠాపన చెయ్యవచ్చును. ఆపై ఎండలో మోదుగ ఆకులో ఉంచి ఎండబెట్టిన గోమయాన్ని (పిడకలను) సోమాయ స్వాహా అను స్వాహాకారమంత్రంతో అగ్నియందు హోమంలో భాగంగా ఆజ్యహోమం తరువాత వ్రేల్చాలి. తదుపరి నువ్వులు, ధాన్య (వడ్లు), నెయ్యి ద్రవ్యములతో 1008సార్లు కానీ 1512 సార్లు కానీ హోమం చెయ్యాలి. దేనితో నెయ్యి మొదలైన హవిస్సులను హోమం చేస్తామో, గరిటెవంటి ఆ పరికరం మర్రిచెక్కతో చేసినదై ఉండాలి. దాన్ని ''**జుహూ**'' లేక

''**స్రుక్**'' అంటారు. ''త్ర్యంబకం యజామహే'' అనేది హోమమంత్రము, నిర్ణీతసంఖ్యలో హోమం చేసిన తరువాత ప్రాయశ్చిత్తహోమం చెయ్యాలి. ఆపై పూర్ణాహుతిహోమం చేసి, హోమస్థండిలానికి (కుండానికి) చుట్టూ ఎనిమిది దిక్కులలోనూ ఉన్న అష్టదిక్పాలకులకు బలిహరణం చెయ్యాలి. అనగా పసుపుకలిపిన అన్నం, లేక శుద్ధాన్నం, లేక గుమ్మడికాయ మొదలగు అష్టదిక్పాలకులకు ఇష్టమైన పదార్థాన్ని సమర్పించాలి. పిమ్మట అగ్నిశాంతి కోసం గాయత్రీమంత్రంతో అగ్నిలో ప్రోక్షణ చేయాలి.

## భస్మ సంగ్రహణమ్

కుండంలోని అగ్ని చల్లారిన తరువాత అగ్నిలోని భస్మాన్ని బంగారు-వెండి-రాగి- లేక మట్టిపాత్రలోకి తీసుకోవాలి.అలా తీసిన భస్మాన్ని తిరిగి రుద్రమంత్రాలతో ఒక శుభ్రమైన ప్రదేశంలో కుడిచేతితో పెట్టాలి. తరువాత 11 సంఖ్యలో కానీ 3 సంఖ్యలో కానీ బ్రాహ్మణులకు అన్నసంతర్పణ చేయాలి. అటుపైన స్నానం చేసి ''**మానస్తోకే సద్యోజాతం-వామదేవాయ- అఘోరేభ్యో- తత్పురుషాయ –ఈశానః**'' అనే మంత్రాలను పఠించి భస్మాన్ని తీసుకొని, పంచభూతాలను, దేవతలను ఋషులను అంతటినీ భస్మంగా భావించి ''**వామదేవాయ**'' మంత్రంతో ఎడమ అరచేతిలో ఉంచుకుని, త్ర్యంబకం మంత్రంతో భస్మాన్ని ప్రోక్షించాలి. పిమ్మట ఋగ్వేదంలోని ''**శుద్ధం శుద్ధ్యై**'' అనే మంత్రంతో ఎడమ చేతిలోని భస్మాన్ని పొడిచేసి సగంకాలిన పదార్థాలను తొలగించి శుద్ధిచేయాలి. అనామిక, మధ్య, తర్జనీ వేళ్ళతో ''**అగ్నేర్భస్మాసి**'' అను మంత్రం జపించి ''**మూర్ధానం**'' అను మంత్రంతో శిరస్సు, ''**త్ర్యంబకం**'' లలాటం, ''**నీలగ్రీవాయ**'', కంఠం, ''**త్ర్యాయుషం**'',కుడివైపు కంఠం, ''**వామ**''-చెంపలు, మొదలైన మంత్రాలు శరీరభాగాలయందు భస్మధారణం చెయ్యాలి. తరువాత చేతులను శుద్ధి చేసుకోవాలి. భస్మధారణను త్రికాలములలోనూ చేసుకోవాలి. ఇది చెయ్యకుండా

నీళ్ళుకూడా తాగకూడదు. గాయత్రీ జపం కూడా చెయ్యకూడదు. బ్రహ్మచారులు,గృహస్థులు, వానప్రస్థులు, యతులూ ఈ కర్మను తప్పక ఆచరించాలి. పొరపాటున భస్మం ధరించకుండా ఇతరకర్మలు చేసినట్లైతే అందుకు ప్రాయశ్చిత్తంగా నీటిలో ఉండి, 108సార్లు గాయత్రిని జపించాలి. ఉపవాసం చెయ్యాలి. యతులైతే 12000 సార్లు ప్రణవం జపించాలి. ఇదీ భస్మధారణప్రకరణమ్.

## ఉపసంహారం

ఎన్ని అనుష్ఠానాలు ఉపాసనలూ ఉన్నా వాటన్నింటి కంటే ముందు చేయవలసిన అనుష్ఠానాన్ని చెబుతోందీ భస్మధారణోపనిషత్తు. ప్రథమకర్తవ్యంగా వర్ణించబడుతోంది భస్మధారణం

స్వస్తి

# భస్మజాబాలోపనిషత్

శ్లో. యత్సామ్యజ్ఞానకాలాగ్నిస్వాతిరిక్తాస్తితాభ్రమమ్ ।
కరోతి భస్మ నిఃశేషం తద్బ్రహ్మైవాస్మి కేవలమ్ ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ భస్మజాబాలోపనిషత్ ప్రారంభః**

## 1. ప్రథమోఽధ్యాయః

**హరిః ఓమ్ ..**

అథ జాబాలో భుసుండః కైలాసశిఖరావాసమోంకారస్వరూపిణం మహాదేవముమారకృతశేఖరం సోమసూర్యాగ్నినయనమనంతేందురవిప్రభం వ్యాఘ్రచర్మాంబరధరం మృగహస్తం భస్మోద్ధూలితవిగ్రహం తిర్యక్త్రిపుండ్రరేఖావిరాజమానభాలప్రదేశం స్మితసంపూర్ణపంచవిధ పంచాననం వీరాసనారూఢమప్రమేయమనాద్యనంతం నిష్కలం నిర్గుణం శాంతం నిరంజనమనామయం హుంఫట్కుర్వాణం శివనామాన్యనిశముచ్చరంతం హిరణ్యబాహుం హిరణ్యరూపం హిరణ్యవర్ణం హిరణ్యనిధిమద్వైతం చతుర్థం బ్రహ్మవిష్ణురుద్రాతీతమేకమాశాస్యం భగవంతం శివం ప్రణమ్య ముహుర్ముహురభ్యర్చ్య శ్రీఫలదలైస్తేన భస్మనా చ నతోత్తమాంగః

కృతాంజలిపుటః పప్రచ్ఛాధీహి భగవన్వేదసారముద్ధృత్య
త్రిపుండ్రవిధిం యస్మాదన్యానపేక్షమేవ మోక్షోపలబ్ధిః ।
కిం భస్మనో ద్రవ్యమ్। కాని స్థానాని । మానవోఽప్యత్ర కే వా ।
కతి వా తస్య ధారణమ్। కే వాత్రాధికారిణః । నియమస్తేషాం కో వా।
మామంతేవాసినమనుశాసయామోక్షమితి ।
అథ స హోవాచ
భగవాన్పరమేశ్వరః పరమకారుణికః ప్రమథాన్సురానపి
సోఽన్వీక్ష్య పూతం ప్రాతరుదయాద్గోమయం బ్రహ్మపర్ణే నిధాయ
త్ర్యంబకమితి మంత్రేణ శోషయేత్ । యేన కేనాపి తేజసా
తత్స్వగృహ్యోక్తమార్గేణ ప్రతిష్ఠాప్య వహ్నిం తత్ర తద్గోమయద్రవ్యం
నిధాయ సోమాయ స్వాహేతి మంత్రేణ తతస్తిలవ్రీహిభిః సాజ్యైర్జుహుయాత్ ।
అయం తేనాష్టోత్తరసహస్రం సార్ధమేతద్వా । తత్రాజ్యస్య పర్ణమయీ
జుహూర్భవతి । తేన న పాపం శృణోతి । తద్ధోమమంత్రస్త్ర్యంబకమిత్యేవ
అంతే స్విష్టకృత్పూర్ణాహుతిస్తేనైవాష్టదిక్షు బలిప్రదానమ్ ।
తద్భస్మ గాయత్ర్యా సంప్రోక్ష్య తద్హైమే రాజతే తామ్రే మృణ్మయే
వా పాత్రే నిధాయ రుద్రమంత్రైః పునరభ్యుక్ష్య శుద్ధదేశే సంస్థాపయేత్ ।
తతో భోజయేద్బ్రాహ్మణాన్ । తతః స్వయం పూతో భవతి । మానస్తోక ఇతి సద్యో
జాతమిత్యాది పంచబ్రహ్మమంత్రైర్భస్మ సంగృహ్యాగ్నిరితి భస్మ వాయురితి
భస్మ జలమితి భస్మ స్థలమితి భస్మ వ్యోమేతి భస్మ దేవా భస్మ
ఋషయో భస్మ । సర్వం హ వా ఏతదిదం భస్మ । పూతం పావనం నమామి
సద్యః సమస్తాఘశాసకమితి శిరసాభినమ్య । పూతే వామహస్తే
వామదేవాయేతి నిధాయ త్ర్యంబకమితి సంప్రోక్ష్య శుద్ధం శుద్ధేనేతి
సంమృజ్య సంశోధ్య తేనైవాపాదశీర్షముద్ధూలనమాచరేత్ ।

తత్ర బ్రహ్మమంత్రాః పంచ । తతః శేషస్య భస్మనో వినియోగః ।
తర్జనీమధ్యమానామికాభిరగ్నేర్భస్మాసీతి భస్మ సంగృహ్య
మూర్ధానమితి మూర్ధన్యగ్రే న్యసేత్ । త్ర్యంబకమితి లలాటే
నీలగ్రీవాయేతి కంఠే కంఠస్య దక్షిణే పార్శ్వే త్ర్యాయుషమితి
వామేతి కపోలయోః కాలాయేతి నేత్రయోస్త్రిలోచనాయేతి శ్రోత్రయోః
శృణవామేతి వక్త్రే ప్రబ్రవామేతి హృదయే ఆత్మన ఇతి నాభౌ
నాభిరితి మంత్రేణ దక్షిణభుజమూలే భవాయేతి తన్మధ్యే రుద్రాయేతి
తన్మణిబంధే శర్వాయేతి తత్కరపృష్ఠే పశుపతయ ఇతి వామబాహుమూలే
ఉగ్రాయేతి తన్మధ్యే అగ్రేవధాయేతి తన్మణిబంధే దూరేవధాయేతి
తత్కరపృష్ఠే నమో హంత్ర ఇతి అంసే శంకరాయేతి యథాక్రమం
భస్మ ధృత్వా సోమాయేతి శివం నత్వా తతః ప్రక్షాల్య తద్భస్మాపః
పునంత్వితి పిబేత్ । నాధో త్యాజ్యం నాధో త్యాజ్యమ్ ।
ఏతన్మధ్యాహ్నసాయాహ్నేషు త్రికాలేషు విధివద్భస్మధారణమప్రమాదేన
కార్యమ్ । ప్రమాదాత్పతితో భవతి । బ్రాహ్మణానామయమేవ ధర్మోఽయమేవ
ధర్మః । ఏవం భస్మధారణమకృత్వా నాశ్నీయాదాపోఽన్నమన్యద్వా ।
ప్రమాదాత్త్యక్త్వా భస్మధారణం న గాయత్రీం జపేత్ ।
న జుహుయాదగ్నౌ తర్పయేద్దేవానృషీన్పిత్రాదీన్ ।
అయమేవ ధర్మః సనాతనః సర్వపాపనాశకో మోక్షహేతుః । నిత్యోఽయం ధర్మో
బ్రాహ్మణానాం బ్రహ్మచారిగృహివానప్రస్థయతీనామ్ । ఏతదకరణే
ప్రత్యవైతి బ్రాహ్మణః । అకృత్వా ప్రమాదేనైతదష్టోత్తరశతం
జలమధ్యే స్థిత్వా గాయత్రీం జప్త్వోపోషణేనైకేన శుద్ధో భవతి ।
యతిర్భస్మధారణం త్యక్త్వైకదోపోష్య ద్వాదశసహస్రప్రణవం
జప్త్వా శుద్ధో భవతి । అన్యథేంద్రో యతీన్సాలావృకేభ్యః పాతయతి।

భస్మనో యద్యభావస్తదా సర్వభస్మదాహనజన్యమన్యద్వావశ్యం మంత్రపూతం ధార్యమ్ ।
ఏతత్ప్రాతః ప్రయుంజానో రాత్రికృతాత్పాపాత్పూతో భవతి ।
స్వర్ణస్తేయాత్ప్రముచ్యతే । మధ్యందినే మాధ్యందినం
కృత్వోపస్థానాంతం ధ్యాయమాన ఆదిత్యాభిముఖోఽధీయానః
సురాపానాత్పూతో భవతి । స్వర్ణస్తేయాత్పూతో భవతి ।
బ్రాహ్మణవధాత్పూతో భవతి । గోవధాత్పూతో భవతి ।
అశ్వవధాత్పూతో భవతి । గురువధాత్పూతో భవతి ।
మాతృవధాత్పూతో భవతి । పితృవధాత్పూతో భవతి ।
త్రికాలమేతత్ప్రయుంజానః సర్వవేదపారాయణఫలమవాప్నోతి ।
సర్వతీర్థఫలమశ్నుతే । అనపబ్రువః సర్వమాయురేతి ।
విందతే ప్రాజాపత్యం రాయస్పోషం గౌపత్యమ్ ।
ఏవమావర్తయేదుపనిషదమిత్యాహ భగవాన్సదాశివః
సాంబః సదాశివః సాంబః ॥

**॥ ఇతి ప్రథమోఽధ్యాయః ॥**

## 2. ద్వితీయోఽధ్యాయః

అథ భుసుండో జాబాలో మహాదేవం సాంబం ప్రణమ్య పునః
పప్రచ్ఛ కిం నిత్యం బ్రాహ్మణానాం కర్తవ్యం యదకరణే
ప్రత్యవైతి బ్రాహ్మణః । కః పూజనీయః । కో వా ధ్యేయః । కః
స్మర్తవ్యః । కథం ధ్యేయః । క్వ స్థాతవ్యమేతద్బ్రూహీతి । సమాసేన
తం హోవాచ । ప్రాగుదయాన్నిర్వర్త్య శౌచాదికం తతః స్నాయాత్ ।
మార్జనం రుద్రసూక్తైః । తతశ్చాహతం వాసః పరిధత్తే పాప్మనోపహృత్యై ।
ఉద్యంతమాదిత్యమభిధ్యాయన్నుద్ధూలితాఙ్గం కృత్వా యథాస్థానం

భస్మనా త్రిపుంద్రం శ్వేతేనైవ రుద్రాక్షాంఛ్వేతాన్బిభృయాత్ ।
నైతత్సంమర్శః । తథాన్యే । మూర్ధ్ని చత్వారింశత్ । శిఖాయామేకం త్రయం వా।
శ్రోత్రయోర్ద్వాదశ । కంఠే ద్వాత్రింశత్ । బాహ్వోః
షోడశషోడశ । ద్వాదశద్వాదశ మణిబంధయోః । షట్షడంగుష్ఠయోః ।
తతః సంధ్యాం సకుశోఽహరహరుపాసీత । అగ్నిర్జ్యోతిరిత్యాదిభిరగ్నౌ జుహుయాత్ ।
శివలింగం త్రిసంధ్యమభ్యర్చ్య కుశేష్వాసీనో ధ్యాత్వా సాంబం
మామేవ వృషభారూఢం హిరణ్యబాహుం హిరణ్యవర్ణం హిరణ్యరూపం
పశుపాశవిమోచకం పురుషం కృష్ణపింగలమూర్ధ్వరేతం విరూపాక్షం
విశ్వరూపం సహస్రాక్షం సహస్రశీర్షం సహస్రచరణం విశ్వతోబాహుం
విశ్వాత్మానమేకమద్వైతం నిష్కలం నిష్క్రియం శాంతం శివమక్షరమవ్యయం
హరిహరహిరణ్యగర్భస్రష్టారమప్రమేయమనాద్యంతం రుద్రసూక్తైరభిషిచ్య
సితేన భస్మనా శ్రీఫలదలైశ్చ త్రిశాఖైరార్ద్రైరనార్ద్రైర్వా।
న తత్ర సంస్పర్శః । తత్పూజాసాధనం కల్పయేచ్చ నైవేద్యమ్।
తతశ్చైకాదశగుణరుద్రో జపనీయః । ఏకగుణోఽనంతః । షడక్షరోఽష్టాక్షరో
వా శైవో మంత్రో జపనీయః । ఓమిత్యగ్రే వ్యాహరేత్ । నమ ఇతి పశ్చాత్ ।
తతః శివాయేత్యక్షరత్రయమ్ । ఓమిత్యగ్రే వ్యాహరేత్ । నమ ఇతి పశ్చాత్ ।
తతో మహాదేవయేతి పంచాక్షరాణి । నాతస్తారకః పరమో మంత్రః । తారకోఽయం
పంచాక్షరః । కోఽయం శైవో మనుః । శైవస్తారకోఽయముపదిశ్యతే
మనురవిముక్తే శైవేభ్యో జీవేభ్యః । శైవోఽయమేవ మంత్రస్తారయతి। స ఏవ
బ్రహ్మోపదేశః ।
బ్రహ్మా సోమోఽహం పవనః సోమోఽహం పవతే సోమోఽహం
జనితా మతీనాం సోమోఽహం జనితా పృథివ్యాః సోమోఽహం
జనితాఽగ్నేః సోమోఽహం జనితా సూర్యస్య సోమోఽహం

జనితేంద్రస్య సోమోఽహం జనితోత విష్ణోః సోమోఽహమేవ
జనితా స యశ్చంద్రమసో దేవానాం భూర్భువస్వరాదీనాం
సర్వేషాం లోకానాం చ । విశ్వం భూతం భువనం చిత్రం
బహుధా జాతం జాయమానం చ యత్సర్వస్య సోమోఽహమేవ
జనితా విశ్వాధికో రుద్రో మహర్షిః । హిరణ్యగర్భాదీనహం
జాయమానాన్పశ్యామి । యో రుద్రో అగ్నౌ యో అప్సు య ఓషధీషు
యో రుద్రో విశ్వా భువనా వివేశైవమేవ । అయమేవాత్మాంతరాత్మా
బ్రహ్మజ్యోతిర్యస్మాన్న మత్తోఽన్యః పరః । అహమేవ పరో విశ్వాధికః ।
మామేవ విదిత్వాఽమృతత్వమేతి । తరతి శోకమ్। మామేవ విదిత్వా
సాంసృతికీం రుజం ద్రావయతి । తస్మాదహం రుద్రో యః సర్వేషాం
పరమా గతిః । సోఽహం సర్వాకారః । యతో వా ఇమాని భూతాని జాయంతే ।
యేన జాతాని జీవంతి । యత్ప్రయంత్యభిసంవిశంతి । తం మామేవ
విదిత్వోపాసీత । భూతేభిర్దేవేభిరభిష్టుతోఽహమేవ । భీషాస్మాద్వాతః
పవతే । భీషోదేతి సూర్యః । భీషాస్మాదగ్నిశ్చేంద్రశ్చ । సోమోఽత ఏవ యోఽహం
సర్వేషామధిష్ఠాతా
సర్వేషాం చ భూతానాం పాలకః। సోఽహం పృథివీ । సోఽహమాపః । సోఽహం తేజః ।
సోఽహం వాయుః ।
సోఽహం కాలః । సోఽహం దిశః । సోఽహమాత్మా । మయి సర్వం ప్రతిష్ఠితమ్ ।
బ్రహ్మవిదాప్నోతి పరమ్ । బ్రహ్మ శివో మే అస్తు సదాశివోమ్ ।
అచక్షుర్విశ్వతశ్చక్షురకర్ణో విశ్వతః కర్ణోఽపాదో విశ్వతఃపాదోఽపాణిర్విశ్వతః
పాణిరాహమశిరా విశ్వతః శిరా విద్యామంత్రైకసంశ్రయో విద్యారూపో విద్యామయో
విశ్వేశ్వరోఽహమజరోఽహమ్ ।
మామేవం విదిత్వా సంసృతిపాశాత్ప్రముచ్యతే । తస్మాదహం

పశుపాశవిమోచకః । పశవశ్చామానవాంతం మధ్యవర్తినశ్చ
యుక్తాత్మానో యదన్తే మామేవ ప్రాప్తుమ్। ప్రాప్యంతే మాం న పునరావర్తంతే ।
త్రిశూలగాం కాశీమధిశ్రిత్య త్యక్తాసవోఽపి మయ్యేవ సంవిశంతి ।
ప్రజ్వలవహ్నిగం హవిర్యథా న యజమానమాసాదయతి తథాసౌ త్యక్త్వా
కుణపం న తత్తాదృశం పురా ప్రాప్నువంతి । ఏష ఏవాదేశః । ఏష
ఉపదేశః । ఏష ఏవ పరమో ధర్మః । సత్యాత్తత్ర కదాచిన్న ప్రమదితవ్యం
తత్రోద్ధూలనత్రిపుండ్రాభ్యామ్। తథా రుద్రాక్షాద్యధారణాత్తథా మదర్చనాచ్చ ।
ప్రమాదేనాపి నాంతర్దేవసదనే పురీషం కుర్యాత్ ।
వ్రతాన్న ప్రమదితవ్యమ్। తద్ధి తపస్తద్ధి తపః కాశ్యామేవ ముక్తికామానామ్ ।
న తత్త్యాజ్యం న తత్త్యాజ్యం మోచకోఽహమవిముక్తే నివసతామ్ ।
నావిముక్తాత్పరమం స్థానమ్। నావిముక్తాత్పరమం స్థానమ్ ।
కాశ్యాం స్థానాని చత్వారి । తేషామభ్యర్హితమంతర్గృహమ్ ।
తత్రాప్యవిముక్తమభ్యర్హితమ్। తత్ర స్థానాని పంచ । తన్మధ్యే
శివాగారమభ్యర్హితమ్। తత్ర ప్రాచ్యామైశ్వర్యస్థానమ్।
దక్షిణాయాం విచాలనస్థానమ్ । పశ్చిమాయాం వైరాగ్యస్థానమ్ ।
ఉత్తరాయాం జ్ఞానస్థానమ్ । తస్మిన్మధ్యదంతర్నిర్లిప్తమవ్యయమనాద్యంత
మశేషవేదవేదాంతవేద్యమనిర్దేశ్యమనిరుక్తమప్రచ్యవమాశాస్యమద్వైతం
సర్వాధారమనాధారమనిరీక్ష్యమహరహర్బ్రహ్మవిష్ణుపురందరాద్యమరవరసేవితం
మామేవ జ్యోతిఃస్వరూపం లింగం మామేవోపాసితవ్యం తదేవోపాసితవ్యమ్ ।
నైవ భావయంతి తల్లింగం భానుశ్చంద్రోఽగ్నిర్వాయుః ।
స్వప్రకాశం విశ్వేశ్వరాభిధం పాతాలమధితిష్ఠతి ।
తదేవాహమ్ । తత్రార్చితోఽహమ్ । సాక్షాదర్చితః ।
త్రిశాఖైర్బిల్వదలైర్ద్రీప్తైర్వా యోఽభిసంపూజయేన్మన్మనా

మయ్యాహితాసుర్మయ్యేవార్పితాఖిలకర్మా భస్మదిగ్ధాంగో
రుద్రాక్షభూషణో మామేవ సర్వభావేన ప్రపన్నో
మదేకపూజానిరతః సంపూజయేత్ । తదహమశ్నామి ।
తం మోచయామి సంసృతిపాశాత్ । అహరహరభ్యర్చ్య
విశ్వేశ్వరం లింగం తత్ర రుద్రసూక్తైరభిషిచ్య తదేవ
స్నపనపయస్త్రిః పీత్వా మహాపాతకేభ్యో ముచ్యతే । న శోకమాప్నోతి।
ముచ్యతే సంసారబంధనాత్ । తదనభ్యర్చ్య
నాశ్నీయాత్ఫలమన్నమన్యద్వా । యదశ్నీయాద్రేతో భక్షీ భవేత్ ।
నాపః పిబేత్ । యది పిబేత్పూయపో భవేత్ । ప్రమాదేనైకదా
త్వనభ్యర్చ్య మాం భుక్త్వా భోజయిత్వా కేశాన్వాపయిత్వా
గవ్యానాం పంచ సంగృహ్యోపోష్య జలే రుద్రస్నానమ్।
జపేత్త్రివారం రుద్రానువాకమ్। ఆదిత్యం పశ్యన్నభిధ్యాయ స్వకృతకర్మకృద్రౌద్రైరేవ
మంత్రైః కుర్యాన్మార్జనమ్ ।
తతో భోజయిత్వా బ్రాహ్మణాన్పూతో భవతి । అన్యథా పరేతో
యాతనామశ్నుతే । పత్రైః ఫలైర్వా జలైర్వాన్యైర్వాభిపూజ్య
విశ్వేశ్వరం మాం తతోఽశ్నీయాత్ । కాపిలేన పయసాభిషిచ్య
రుద్రసూక్తేన మామేవ శివలింగరూపిణం బ్రహ్మహత్యాయాః
పూతో భవతి । కాపిలేనాజ్యేనాభిషిచ్య స్వర్ణస్తేయాత్పూతో భవతి ।
మధునాభిషిచ్య గురుదారగమనాత్పూతో భవతి । సితయా
శర్కరయాభిషిచ్య సర్వజీవవధాత్పూతో భవతి ।
క్షీరాదిభిరేతైరభిషిచ్య సర్వానవాప్నోతి కామాన్ ।
ఇత్యేకైకం మహాప్రస్థశతం మహాప్రస్థశతమానైః
శతైరభిపూజ్య ముక్తో భవతి సంసారబంధనాత్ । మామేవ

శివలింగరూపిణమార్ద్రాయాం పౌర్ణమాస్యాం వాఽమావాస్యాయాం
వా మహావ్యతీపాతే గ్రహణే సంక్రాంతావభిషిచ్య తిలైః
సతండులైః సయవైః సంపూజ్య బిల్వదలైరభ్యర్చ్య కాపిలేనాజ్యాన్విత గంధసారధూపైః
పరికల్ప్య దీపం నైవేద్యం సాజ్యముపహారం
కల్పయిత్వా దద్యాత్పుష్పాంజలిమ్। ఏవం ప్రయతోఽభ్యర్చ్య మమ
సాయుజ్యమేతి । శతైర్మహాప్రస్థైరఖండైస్తండులైరభిషిచ్య
చంద్రలోకకామశ్చంద్రలోకమవాప్నోతి । తిలైరేతావద్భిరభిషిచ్య
వాయులోకకామో వాయులోకమవాప్నోతి । మాషైరేతావద్భిరభిషిచ్య
వరుణలోకకామో వరుణలోకమవాప్నోతి । యవైరేతావద్భిరభిషిచ్య
సూర్యలోకకామః సూర్యలోకమవాప్నోతి । ఏతైరేతావద్భిర్ద్విగుణైరభిషిచ్య
స్వర్గలోకకామః స్వర్గలోకమవాప్నోతి । ఏతైరేతావద్భిశ్చతుర్గుణైరభిషిచ్య
చతుర్జాలం బ్రహ్మకోశం యన్మృత్యుర్నావపశ్యతి । తమతీత్య మల్లోకకామో
మల్లోకమవాప్నోతి  నాన్యం మల్లోకాత్పరమ్। యమవాప్య న శోచతి ।
న స పునరావర్తతే న స పునరావర్తతే । లింగరూపిణం మాం సంపూజ్య
చింతయంతి యోగినః సిద్ధాః సిద్ధిం గతాః । యజంతి యజ్వానః ।
మామేవ స్తువంతి వేదాః సాంగాః సోపనిషదః సేతిహాసః ।
న మత్తోఽన్యదహమేవ సర్వమ్। మయి సర్వం ప్రతిష్ఠితమ్।
తతః కాశ్యాం ప్రయతైరేవాహమన్వహం పూజ్యః । తత్ర గణా
రౌద్రాననా నానాముఖా నానాశస్త్రధారిణో నానారూపధరా
నానాచిహ్నితాః । తే సర్వే భస్మదిగ్ధాఙ్గా రుద్రాక్షాభరణాః
కృతాంజలయో నిత్యమభిధ్యాయంతి । తత్ర పూర్వస్యం దిశి బ్రహ్మా
కృతాంజలిరహర్నిశం మాముపాస్తే । దక్షిణస్యాం దిశి
విష్ణుః కృత్వైవ మూర్ధాంజలిం మాముపాస్తే । ప్రతీచ్యామింద్రః

సన్నతాంగ ఉపాస్తే । ఉదీచ్యామగ్నికాయముమానురక్తా హేమాంగవిభూషణా హేమవస్త్రా మాముపాసతే మామేవ వేదాశ్చతుర్మూర్తిధరాః । దక్షిణాయాం దిశి ముక్తిస్థానం తన్ముక్తిమండపసంజ్ఞితమ్। తత్రానేకగణాః పాలకాః సాయుధాః పాపఘాతకాః । తత్ర ఋషయః శాంభవాః పాశుపతా మహాశైవా **వేదావతంసం** శైవం పంచాక్షరం జపంతస్తారకం

**పాఠభేదః –వేదాదవతంసం**

సప్రణవం మోదమానాస్తిష్ఠంతి । తత్రైకా రత్నవేదికా । తత్రాహమాసీనః కాశ్యాం త్యక్తకుణపాంశ్చైవానానీయ స్వస్యాంకే సంనివేశ్య భసితరుద్రాక్షభూషితానుపస్పృశ్య మా భూదేతేషాం జన్మ మృతిశ్చేతి తారకం శవం మనుముపదిశామి ।

తతస్తే ముక్తా మామనువిశంతి విజ్ఞానమయేనాంగేన ।

న పునరావర్తంతే హుతాశనప్రతిష్ఠం హవిరివ తత్రైవ ముక్త్యర్థముపదిశ్యతే శైవోఽయం మంత్రః పంచాక్షరః ।

తన్ముక్తిస్థానమ్। తత ఓఙ్కారరూపమ్। తతో మదర్పితకర్మణాం మదావిష్టచేతసాం మద్రూపతా భవతి । నాన్యేషమియం బ్రహ్మవిద్యేయం బ్రహ్మవిద్యా । ముముక్షవః కాశ్యామేవాసీనా వీర్యవంతో విద్యావంతః । విజ్ఞానమయం బ్రహ్మకోశమ్।

చతుర్జాలం బ్రహ్మకోశమ్। యన్మృత్యుర్నావపశ్యతి । యం బ్రహ్మా నావపశ్యతి । యం విష్ణుర్నావపశ్యతి । యమింద్రాగ్నీ నావపశ్యేతామ్। యం వరుణాదయో నావపశ్యంతి । తమేవ తత్తేజ ప్లుష్టవిడ్వావం హైమముమాం సంశ్లిష్య వసంతం చంద్రకోటిసమప్రభం చంద్రకిరీటం సోమసూర్యాగ్నినయనం భూతిభూషితవిగ్రహం శివం మామేవమభిధ్యాయంతో ముక్తకిల్బిషాస్త్యక్తబంధా

మయ్యేవ లీనా భవంతి । యే చాన్యే కాశ్యాం పురీష కారిణః
ప్రతిగ్రహరతాస్త్యక్తభస్మధారణాస్త్యక్తరుద్రాక్షధారణాస్త్యక్త
సోమవారవ్రతాస్త్యక్తగ్రహయాగాస్త్యక్తవిశ్వేశ్వరార్చనాస్త్యక్త
పంచాక్షరజపాస్త్యక్తభైరవార్చనా భైరవీం ఘోరాదియాతనాం
నానావిధాం కాశ్యాం పరేతా భుక్త్వా తతః శుద్ధా మాం ప్రపద్యంతే చ ।
అంతర్గృహే రేతో మూత్రం పురీషం వా విసృజంతి తదా తేన సిఞ్చన్తే
పితౄన్ । తమేవ పాపకారిణం మృతం పశ్యన్నీలలోహితో భైరవస్తం
పాతయత్యస్రమండలే జ్వలజ్జ్వలనకుండేష్వన్యేష్వపి । తతశ్చాప్రమాదేన
నివసేదప్రమాదేన నివసేత్కాశ్యాం లింగరూపిణ్యామిత్యుపనిషత్ ॥

**హరిః ఓమ్ తత్సత్**

**॥ ఇతి ద్వితీయోఽధ్యాయః ॥**

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి భస్మజాబాలోపనిషత్సమాప్తః**